RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 19 | బుధవారం 13 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## విద్యార్థుల కష్టాన్ని, కలలను బీజేపీ ప్రభుత్వం కాలరాసింది: రాహుల్ గాంధీ

**ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లక్షల మంది కష్టాన్ని, కలల్ని బీజేపీ ప్రభుత్వం ఛిద్రం చేసిందని విమర్శించారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, యువత భవిష్యత్తును కాలరాసే నేరమని ఆరోపించారు.**

ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో రాహుల్ గాంధీ ఓ ట్వీట్ చేశారు.దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగాలు, ఎన్నో కుటుంబాల ఆశలు ఈ అవినీతి పాలన వల్ల నాశనమయ్యాయని రాహుల్ గాంధీ అన్నారు. కొంతమంది తండ్రులు అప్పులు చేశారని, తల్లులు తమ నగలు అమ్మారని, లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివారని, అయితే పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో అవినీతి వారికి శాపంలా మారాయని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుంటోందని, నిజాయతీగా చదివిన విద్యార్థులే శిక్ష అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

- ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
- ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

**గౌహతి, అన్వేషనేత్రం ప్రతినిధి**

అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు. హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.








## నీట్ పరీక్ష రద్దుపై కేంద్రం బాధ్యత వహించాలి: ఎంపీ చామల

దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. 2

## తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం: మంత్రి వివేక్



తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి వివేక్ వెంకట స్వామి వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సు లు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు.

## నేను జైలుకు వెళ్లా: తెలంగాణ గవర్నర్




స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైళ్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు.




## చంచల్‌గూడ జైలు అధికారుల వినూత్న ప్రయోగం

## బహిరంగ ప్రదేశాల్లో పార్టీ బ్యానర్లు, ప్లకార్డులు వద్దు.. క్యాడర్‌కు టీవీకే వార్నింగ్ 2



తమిళనాడులోని అధికార తమిళగ వెట్రి కళగం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించవద్దని పార్టీ కార్యకర్తలకు ఆదేశాలిచ్చింది.

## ఎన్డిఎ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి నీట్ పేపర్ లీకైంది: కెటిఆర్

**హైదరాబాద్:**

కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. ఎన్డిఎ ప్రభుత్వానికి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడం చేతకావడం లేదని అన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ..ఎన్డిఎ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైందని, 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోలేదని విమర్శించారు. పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఘటనలు విద్యార్థులకు శాపంగా మారాయని, వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ కావడం దారణమని కెటిఆర్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందని ధ్వజమెత్తారు. పరీక్ష పేపర్ లీకేజ్ వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా కఠినంగా శిక్షించాలని, సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కెటిఆర్ డిమాండ్ చేశారు.





## ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు మంజూరు: పొంగులేటి



## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

# దేశంలో ఇంధన కొరత లేదు..

## కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి




దేశంలో ఇంధన సరఫరాకు ఎలాంటి సమస్య లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో మంగళవారంనాడు ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ప్రస్తుతం 69 రోజు లకు సరిపడా క్రూడాయిల్, ఎల్ఎన్జీ నిల్వలు, 45 రోజులకు సరిపడా ఎల్పీ జీ నిల్వలు ఉన్నాయని తెలిపారు.పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో డిమా ండ్‌కు అనుగుణంగా, నిరంతరాయ సరఫరాకు వీలుగా ప్రభుత్వం ఎల్పీజీ ఉత్పత్తిని రోజుకు 35,000-36,000 టన్నుల నుంచి 54,000 టన్నులకు పెంచిందని హర్దీప్ సింగ్ పురి చెప్పారు. ఎల్పీజీ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవన్నారు. సంక్షోభాన్ని బాధ్యతాయుతంగా ఎదుర్కొంటున్నామని, ఎక్కడా ఎలాంటి డ్రై-ఔట్లు లేవని చెప్పారు. ఇంధన సరఫరా గొలుసు స్థిరంగా ఉందని స్పష్టం చేశారు.పశ్చిమాసియా సంక్షోభం నుంచి ఆర్థిక ఒత్తిళ్లను తగ్గించేందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల తగిన సూచనలు చేసినట్టు కేంద్ర మంత్రి చెప్పారు. ప్రధానమంత్రి గత ఆదివారంనాడు హైదరాబాద్‌లో తెలంగాణ బీజేపీ నిర్వహించిన సదస్సులో దేశ ప్రజలకు పలు సూచనలు చేశారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, సిటీల్లో మెట్రో రైల్ సేవలు, కార్‌పూలింగ్ సేవలను ఉపయోగించుకోవాలని, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, పార్సిల్స్ కోసం రైల్వే సేవలు వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రం హోంకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్య నిల్వలను కాపాడుకునేందుకు ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు, విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు.

# తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం: మంత్రి వివేక్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సులు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు. జర్మనీలో రోగులతో సంభాషించడానికి జర్మన్ భాష అత్యంత అవసరమని, అందుకే నర్సులకు 'దీ2' స్థాయి వరకు భాషా శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి కింద, అభ్యర్థుల వీసా, ఇతర ఖర్చులపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తోందని హామీ ఇచ్చారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ సంస్థ అయిన 'టామ్‌కామ్' ద్వారా ఈ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జర్మన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, శిక్షణ పొందిన విద్యార్థులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శిక్షణలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష రద్దుపై కేంద్రం బాధ్యత వహించాలి: ఎంపీ చామల కిరణ్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర మానవ వనరుల శాఖ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు.దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శిం చారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోరుతూ బండి భగీరథ్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టుకు వేసవి సెలవులు కావడంతో వెకేషన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు. పిటిషన్‌పై ఈనెల 14న హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరిపే అవకాశం ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు సున్నితమైనది కావడంతో మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగింది. సిట్ ఏర్పాటు నేపథ్యంలో మరోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు బండి భగీరథ్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరిస్తున్నామని, నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు.

# విజయ్‌కు విజిల్ వేసి అభినందనలు చెప్పిన విశాల్

చెన్నై: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ఆరంభంలోనే సంచలన నిర్ణయాలు తీసుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. అధికార బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే మద్యం దుకాణాల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం ప్రశంసలు అందుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, ప్రార్థనా మందిరాల వద్దనున్న 717 మద్యం దుకాణాలను మూసివేస్తూ విజయ్ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ దుకాణాలను మూసేయాలంటూ అధికారులకు ఆదేశాలిచ్చారు. సీఎంగా ఆయన జారీ చేసిన తొలి ఉత్తర్వు ఇదే కావడం విశేషం.సీఎం హోదాలో విజయ్ తీసుకున్న నిర్ణయంపై కాలేజీ రోజుల నుంచి ఆయన సన్నిహిత స్నేహితుడిగా పేరున్న నటుడు విశాల్ ప్రశంసలు కురిపించారు. తనదైన శైలిలో విజిల్ వేస్తూ 'విజిల్స్ టూ యూ' అంటూ ఒక వీడియోను విడుదల చేశారు. విజయ్ పార్టీ గుర్తు కూడా విజిల్ కావడం మరో విశేషం.'మీకు అభినందనలు, విజిల్స్ టూ యూ, హ్యాట్యాప్ టూ యూ విజయ్. 717 మద్యం దుకాణాలను ముఖ్యంగా పాఠశాలలకు సమీపంలోని ఉన్న వాటిని మూసివేయాలన్న మీ నిర్ణయం అభినందనీయం, అద్భుతం. టాస్మాక్ షాపుల వల్ల ప్రతిరోజూ విద్యార్థినులు ఆ దుకాణాలు దాటి ఇంటికి చేరుకునేటప్పుడు వేధింపులకు గురవుతున్నారు. గాడ్ బ్లెస్ యూ. మీకు, మీ ప్రభుత్వానికి సెల్యూట్ చేస్తున్నాను' అని ఆ వీడియోలో విశాల్ ప్రశంసలు కురిపించారు.

# నేను జైలుకు వెళ్లా: తెలంగాణ గవర్నర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు.మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జెన్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు.గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు.ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు తెలంగాణ శివ ప్రతాప్ శుక్లా స్పష్టం చేశారు.

# బహిరంగ ప్రదేశాల్లో పార్టీ బ్యానర్లు, ప్లకార్డులు వద్దు.. క్యాడర్‌కు టీవీకే వార్నింగ్

చెన్నై: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడులోని అధికార తమిళగ వెట్రి కళగం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించవద్దని పార్టీ కార్యకర్తలకు ఆదేశాలిచ్చింది. ప్రజలకు అసౌకర్యం కలిగించడం కానీ, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించడం కానీ చేయవద్దని సూచించింది. ప్రజా సంక్షేమమే పార్టీకి అత్యంత ప్రాధాన్యమని, పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. టీవీకే ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్.ఆనంద్ ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.పార్టీకి సంబంధించిన డిస్‌ప్లేలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, పార్టీ అధ్యక్షుడి అనుమతితోనే తాము ఈ ఆదేశాలు జారీ చేశామని ఆనంద్ పేర్కొన్నారు. 'తమిళనాడు ప్రజల సంక్షేమమే పరమావధిగా తమిళ వెట్రికళగం ఏర్పాటయింది. తమిళ ప్రజల అభిమానాన్ని చూరగొని విజయం సాధించిన విజయ్ మనకు గురుతర బాధ్యత అప్పగించారు. ఆ లక్ష్యం దిశగా మనం తప్పనిసరిగా ప్రయాణం సాగించాలి' అని అన్నారు.బర్త్‌డే వేడుకలు, కుటుంబ వేడుకలు వంటి సందర్భాల్లో పార్టీ కార్యకర్తలు ఎవరూ వీధులు, బహిరంగ ప్రదేశాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే చోట్ల బ్యానర్లు, పోస్టర్లు పెట్టవద్దని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని ఆ ప్రకటనలో కోరారు. ఇందుకు భిన్నంగా ఎవరు వ్యవహరించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జూన్ 21న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనం: పిడమర్తి, బైరి

తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనాన్ని జూన్ 21న హైదరాబాద్లో నిర్వహిస్తామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి, మూఢనమ్మకాల జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. ఈరోజు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల మీడియా సమావేశంలో డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ అనేకమంది తెలంగాణ ఉద్యమకారులు అనేక రూపాలలో తెలంగాణ కోసం ఉద్యమించాలని అలాంటి ఉద్యమకారులను అందరిని గుర్తించి వారికి ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డు పింఛన్ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అదేవిధంగా రాష్ట్రంలో చాలామంది ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఫలాలు దక్కలేదని కేవలం అమరవీరుల కుటుంబాలకు మాత్రమే గత ప్రభుత్వం గుర్తించిందని చాలామంది ఉద్యమకారులను గుర్తించలేదని వారిని కూడా గుర్తించి వారికి ప్రజా ప్రభుత్వ ఫలాలు అందించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు జూన్ 21న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కార్యక్రమాన్ని వీలదిగా తరలివచ్చి ఉద్యమకారులు విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాల నిర్మూలన జాతీయ అధ్యక్షులు బైరీ నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పనిచేసిన సింగరేణి పరివాహక జిల్లాల ఉద్యమ నాయకులను ఐక్యం చేసి జూన్ 21న జరిగే తెలంగాణ




ఉద్యమకారుల సమ్మేళనాని వేలాది మందితో విజయవంతం చేస్తానని అన్నారు. అప్పటి ఉద్యమకారులు ఎంత తుమ్మ యవ్వనాన్ని, ఉద్యోగాన్ని, జీవితాన్ని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి త్యాగం చేశారని అలాంటివారిని అందర్నీ ప్రజా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం ప్రచార కమిటీ అధ్యక్షులుగా నిమ్మల వీరన్న జూన్ 21న చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన ప్రచార కమిటీ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారులు సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు నిమ్మల వీరన్న గారిని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి నియమించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండల ప్రదీప్, కన్వీనర్ ఎండి రహీం, డాక్టర్ మీసాల మల్లేష్, బిసగోని శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్, పలస ఆంజనేయులు, బోరెల్లి సురేష్, కుమ్మరి గణేష్, వరలక్ష్మి,చందర్ నాయక్, సంజయ్ గౌడ్, జెర్రిపోతుల సాయన్న, నక్క మహేష్, చాగంటి శేఖర్, మొగిలిగిద్ద ప్రసాద్, జగదీష్, మీసాల మహేష్




# చంచల్‌గూడ జైలు అధికారుల వినూత్న ప్రయోగం

హైదరాబాద్,

సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది.'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు.

# ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు మంజూరు: పొంగులేటి

హైదరాబాద్:

జూన్ 2న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలు కేబినెట్ ఖరారు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 21న జరిగే కేబినెట్ సమావేశంలో విధివిధానాలు ఖరారు అయ్యాయని, ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు పొంగులేటి సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని, హైదరాబాద్ లో స్థలాలున్న వారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా సహించేది లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.



# ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలి

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు తలెత్తితే పూర్తి బాధ్యత కలెక్టర్లదే

గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలి

ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, కొత్తగూడెం మే 12 (అన్వేషనేత్రం); భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎంపీ వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు తదితర అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్ తదితర భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు. మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన చోట పోలీస్ శాఖ సహకారంతో కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా పూర్తి బాధ్యత సంబంధిత జిల్లా కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఇకముందు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కి తెలిపారు . గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా వాహనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేలా ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని చెప్పారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతున్నామని, అవసరమైన చోట తాత్కాలిక నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధాన్యం, మొక్కజొన్న సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్లతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

## రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్స్ తో సీఎం వీడియో కాన్ఫరెన్స్.



మిషన్ మోడ్‌లో పనిచేసి రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో తలెత్తిన ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్ కు తరలించాలని ఆదేశించారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని, అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాలని, ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల్లో గోడౌన్స్ సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని సూచించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

అకాల నష్టాన్ని తగ్గించేందుకు ప్రత్యేక వ్యవస్థ

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రతీ ×ఖ్రా సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రతీ రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచాంరు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

పంట కొనుగోళ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

## రానున్న 15 రోజులు మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లకు అత్యంత కీలకం..జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, కొత్తగూడెం మే 12 (అన్వేషనేత్రం); భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రానున్న 15 రోజులు మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లకు అత్యంత కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న నిల్వలు, లోడింగ్ పరిస్థితులు, గోడౌన్ల అందుబాటు, రవాణా సదుపాయాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో సుమారు 9,300 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న నిల్వలు ఉన్నాయని, లోడింగ్‌లో జాప్యం ఎందుకు జరుగుతోందనే అంశంపై కారణాలను అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. గోడౌన్ల అందుబాటు కోసం బయ్యారం, ములకలపల్లి, కృష్ణసాగర్, దుమ్ముగూడెం, వాజేడు, వెంకటాపురం, కొత్తగూడెం, బంగారుచిలక ప్రాంతాల్లో నిల్వ సదుపాయాలు అందుబాటులో ఉన్నందున త్వరితగతిన లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో ఇల్లందు ప్రాంతంలోని మొక్కజొన్నను గోడౌన్లకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మార్క్‌ఫెడ్, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు, రవాణా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రవాణా విషయంలో లోడింగ్ కాంట్రాక్టర్లు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అవసరమైతే మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పోలీస్ శాఖ సహకారం కూడా తీసుకోవాలని తెలిపారు. హమాలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కడైనా గోడౌన్ సమస్య తలెత్తితే తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లు, పాఠశాల భవనాలు ఇతర అనుకూల భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారిని నియమించి, ఆయా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలనలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజూ కొనుగోలు వివరాలను నిరంతరం నివేదికల రూపంలో అందించాలని, కొనుగోలు పూర్తైన వెంటనే 24 గంటల్లో ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదనపు కలెక్టర్, డిసీఎస్‌వో, డీటీవో, డీఎం సివిల్ సప్లై తదితర అధికారులు ప్రతిరోజూ కొనుగోలు, లోడింగ్, అన్‌లోడింగ్, గోడౌన్ల పరిస్థితి, హమాలీల అందుబాటు, గన్నీ బ్యాగుల సరఫరా వంటి అంశాలను పర్యవేక్షిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కొండాపురం లో హెల్త్ క్యాంప్...



ప్రజలకు ఉచిత వైద్య సేవలు

ఆమ్ సెంటర్ రికార్డులు పరిశీలించిన వైద్యాధికారులు

సమయపాలన పాటించాలని సూచనలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు మే 12 (అన్వేషనేత్రం); భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొండా పురం గ్రామం లో హెల్త్ క్యాంప్ నిర్వహించి సాధారణ రుగ్మత లకు మందులు ఇవ్వడం జరిగింది. అసంక్రమిత వ్యాదులైన షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించడం వారికి మందులు ఇవ్వడం జరిగింది. డాక్టర్ సునీల్ మాట్లాడుతూ వడదెబ్బ పై అవగాహనా కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి వివరించడం జరిగింది. అనంతరం సుందరయ్య నగర్ ఆమ్ సెంటర్ ను సందర్శించి రికార్డ్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. సమయ పాలన పాటించాలని సూచించారు. సూపర్ వైజర్- స్వరూపరాణి, రాంప్రసాద్, ప్రభావతి, నాగజ్యోతి, పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష పేపర్ లీక్

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకండి

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

-టిటిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్

అన్వేషనేత్రం,మిర్యాలగూడ మే12:

ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ ( యూజీ 2026) లీక్ చేసి లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటలాడిన వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలని టిడిపి నాయకులు పోగుల సైదులుకో డిమాండ్ చేశారు డాక్టర్ కావాలని లక్ష్యంతో మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలు లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి రాశారు ఇప్పుడు పేపర్ లీక్ వార్తలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు అన్నారు సంవత్సరం పాటు కష్టపడి చదివిన విద్యార్థుల శ్రమను కొంతమంది డబ్బు కోసం నాశనం చేయడం దారుణం అన్నారు ఇలాంటి ఉద్యమ మాఫియాపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు విద్యార్థుల భవిష్యత్తు కాపాడేందుకు పారదర్శకమైన విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.







మానవతా సేవలో మార్గదర్శకులైన నర్సులకు వందనం ప్రజారోగ్య సంరక్షణలో వారి సేవలు అద్వితీయం, అసమానం ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు ఆద్యురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ గారికి నివాళులు అర్పిస్తూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా సేవా మూర్తులందరికీ శుభాభినందనలు

మీ

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోశ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కలిసొచ్చిన కాలం.. వికసించిన కమలం



పశ్చిమ బెంగాల్‌లో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ పతనం అనేది కేవలం ఒక ప్రాంతీయ పార్టీ ఓటమి లేదా మరో జాతీయ పార్టీ విజయం మాత్రమే కాదు. ఇది బెంగాల్ రాజకీయ సంస్కృతిలో చాలా కాలంగా జరుగుతున్న లోతైన మార్పుకు ముగింపు ఘట్టంగా భావించవచ్చు. ఒకప్పుడు వర్గ చైతన్యంపై ఆధారపడిన సిద్ధాంతపరమైన సామూహిక రాజకీయాలు నడిచిన బెంగాల్‌లో, ఇప్పుడు వ్యక్తి ఆధారిత, ధ్రువీకరణకు లోనైన రాజకీయ పోటీ పెరిగింది. ఈ మార్పులో గుర్తింపు రాజకీయాలు, సంస్థాగత శక్తి, అధికార కేంద్రీకరణ వంటి అంశాలు కీలక పాత్ర పోషించాయి. బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీ ఎదుగుదల కేవలం ఎన్నికల ఫలితంగా మాత్రమే చూడలేం. ఒకప్పుడు బలంగా ఉన్న వామపక్ష రాజకీయ సంస్కృతి ఎలా క్రమంగా బలహీనపడింది, లోపలినుంచి ఖాళీ అయింది, చివరకు దాని స్థానాన్ని కఠిన జాతీయవాద రాజకీయాలు ఎలా ఆక్రమించాయన్న దానికి ఇది ఉదాహరణగా నిలిచింది. దశాబ్దాల పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు పశ్చిమ బెంగాల్ భిన్నంగా నిలిచింది. యూనియన్ రాజకీయాలు, లౌకికవాదం, మేధో చర్చలు, రైతాంగ ఉద్యమాలు, మతపరమైన రాజకీయాలపై అనుమాన దృక్పథానికి ప్రతీకగా నిలిచింది. 'భద్రలోక్' సంస్కృతిపై ఎలిటిజం ఆరోపణలు ఉన్నప్పటికీ, సాహిత్యం, నాటకం, రాజకీయ చర్చలు, సిద్ధాంతపరమైన వాదోపవాదాలు ప్రజా జీవితంలో ముఖ్యస్థానం పొందిన ఉదారవాద సాంస్కృతిక సంప్రదాయానికి అది ప్రతినిధిగా భావించబడింది. అయితే చరిత్రలో మార్పులు ఒక్కరోజులో రావు. వామపక్షాల బలహీనత 2011 ఎన్నికల ఓటమి కంటే చాలా ముందే ప్రారంభమైంది. రాష్ట్రంలో పారిశ్రామిక స్తబ్దత, అధికార యంత్రాంగ కఠినత్వం, పార్టీ వ్యవస్థలో పెరిగిన అహంకారం, యువత ఆశయాల నుంచి పార్టీ క్రమంగా దూరమవడం వంటి అంశాలు వామపక్ష కూటమి నైతిక ఆధారాలను దెబ్బతీశాయి. సింగూర్, నందిగ్రామ్ భూసేకరణ వివాదాలు ఈ పరిణామంలో కీలక మలుపుగా మారాయి. ఈ సమయంలో మమతా బెనర్జీ రైతులు, అణగారిన వర్గాల పరిరక్షకురాలిగా తనను ప్రజల ముందుంచడంలో విజయవంతమయ్యారు. మరోవైపు వామపక్ష ప్రభుత్వాన్ని అధికార కేంద్రీకృత, ప్రజల నుంచి దూరమైన వ్యవస్థగా చిత్రీకరించగలిగారు. ఆమె పాలనలో విమర్శలకు కారణమవడం రాజకీయాల్లోని పెద్ద విరోధాభాసంగా మారింది. వీధి హింస, తీవ్రమైన ప్రజాకర్షక రాజకీయాలు, వ్యక్తి పూజ ఆధారిత రాజకీయ సంస్కృతి, భావోద్వేగాల ఆధారంగా ప్రజలను సమీకరించడం, సంస్థల విశ్వసనీయతను క్రమంగా దెబ్బతీయడం వంటి అంశాలు అప్పటి రాజకీయ పోరాటంలో ప్రధాన ఆయుధాలుగా మారాయి. తృణమూల్ కాంగ్రెస్ వామపక్షాలను కేవలం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఒప్పించి ఓడించలేదు. నిరంతర సంస్థాగత పోరాటం ద్వారా వారి బలాన్ని క్రమంగా కూల్చివేసింది. అనేక గ్రామీణ ప్రాంతా ల్లో వామపక్ష కార్యకర్తలు భౌతిక దాడులకు గురయ్యారు. కొన్ని జిల్లాల్లో సిద్ధాంతపరమైన చర్చల స్థానంలో భయ రాజకీయాలు చోటుచేసుకున్నాయి. ఒకప్పుడు వామపక్షాలపై వచ్చిన రాజకీయ బెదిరింపుల ఆరోపణలు, తరువాత మరో రూపంలో తిరిగి కనిపించాయి. తరువాత జరిగిన పరిణామాలు ఆధునిక భారత రాజకీయాల్లో వ్యంగ్యం గా నిలిచాయి. వామపక్షాల అధికార కేంద్రీకరణ నుంచి ప్రజాస్వామ్య విముక్తి కల్పిస్తామని ముందుకు వచ్చిన శక్తి, క్రమంగా అవినీతి, ఆశ్రిత రాజకీయాలు, ఒకే నాయకురాలి చుట్టూ అధికార కేంద్రీకరణ ఆరోపణలు ఎదుర్కొనే పాలనగా మారింది. అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయం నిరాకరించలేం. అయితే సంక్షేమంతో పాటు స్థానిక ప్రభావశీలులు, సిండికేట్ వ్యవస్థలు, విధేయత ఆధారిత నెట్‌వర్క్‌లపై ఆధారపడిన రాజకీయ సంస్కృతి కూడా పెరిగింది. నియామక కుంభకోణాలు, 'కట్ మనీ' ఆరోపణలు వంటి అవినీతి వివాదాలు తృణమూల్ కాంగ్రెస్ నైతిక ప్రతిష్ఠను క్రమంగా దెబ్బతీశాయి. పట్టణ మధ్యతరగతి, యువతతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని కొంతమంది ఓటర్లలో కూడా ప్రభుత్వం అవినీతిపరమైనదిగా, భిన్నాభిప్రాయాలను సహించనిదిగా భావించే అభిప్రాయం పెరుగుతూ వచ్చింది. ఈ పరిస్థితులన్నీ కలిసి భారతీయ జనతా పార్టీకి చాలా కాలంగా ఎదురుచూస్తున్న రాజకీయ అవకాశాన్ని కల్పించాయి. బెంగాల్‌లో బిజెపి ఎదుగుదల పూర్తిగా సహజ రాజకీయ పరిణామం మాత్రమే కాదు. దాని వెనుక విస్తృత స్థాయిలో సంస్థాగత శక్తి వినియోగం, వ్యూహాత్మక రాజకీయ ప్రణాళికలు పనిచేశాయి. అది ఒక ప్రతీకాత్మక రాజకీయ విజయమని బిజెపి స్పష్టంగా అర్థం చేసుకుంది. హిందుత్వ రాజకీయాలకు దీర్ఘకాలంగా వ్యతిరేకంగా నిలిచిన చివరి ప్రధాన ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకురావడం ద్వారా దేశవ్యాప్తంగా కాషాయ రాజకీయాలకు సిద్ధాంతపరమైన బలాన్ని అందించవచ్చని ఆ పార్టీ భావించింది. ఈ లక్ష్య సాధనలో అనేక రకాల వ్యూహాలు అమలులోకి వచ్చాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు బెంగాల్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాయి. తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచేందుకు ఎంపిక చేసిన దర్యాప్తులు, లక్ష్యంగా చేసుకున్న దాడులు, ఒత్తిడి రాజకీయాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష నేతలు పదేపదే ఆరోపించారు. ఇదే సమయంలో ఎన్నికల నిర్వహణ, భద్రతా బలగాల మోహరింపు, ఓటరు జాబితాల సవరణ ప్రక్రియల్లో ఎన్నికల సంఘం పాత్ర కూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యాడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోశ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.





ఈరోజు మెదక్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి టీపీసీసీ తరఫున శ్రీ బందెల రాజ భద్రయ్య గారు అబ్జర్వర్ గా రావడం జరిగింది .ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండలం నుంచి ముత్తిగల రామచంద్రం , చిగుళ్లపల్లి ప్రభాకర్ నార్సింగ్ మండలం నుండి , ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్ మరియు జిల్లాలోని ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున నామినేషన్లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ మల్సప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్ ,ఫిషర్మెన్ నార్సింగి మండల అధ్యక్షుడు గుర్రాల సుధాకర్, సీనియర్ నాయకులు మేకల రవి ,చిన్న శంకరంపేట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాడిగళ్ల మల్లేష్, కర్నే సాయిలు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .




ఇటీవల యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్ గారిని, గజ్జి భాస్కర్ యాదవ్ గారిని మన్సూరాబాద్‌లోని తన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు. ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ, రఘునాథ్ యాదవ్ గారు మరియు భాస్కర్ యాదవ్ గార్ల నాయకత్వంలో యాదవ సహకార కార్పొరేషన్ మరింత బలోపేతం అవడంతో పాటు యాదవ సామాజిక వర్గం ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా విశేష కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తే మా ప్రాధాన్యం: చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి

## ఇంటర్మీడియట్ ప్రవేశాలపై సీఎం రేవంత్ రెడ్డి గారి కీలక నిర్ణయం

ప్రధానాంశాలు:
నిరంతరాయంగా ప్రవేశాలు: ఇంటర్మీడియట్ అడ్మిషన్ల విషయంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎప్పటిలాగే ప్రవేశాల ప్రక్రియను కొనసాగించాలని ముఖ్యమంత్రి గారు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.విద్యార్థుల ఇబ్బందుల తొలగింపు: ప్రవేశాల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా, వెంటనే అడ్మిషన్లు ప్రారంభించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.అధ్యయనం తర్వాతే సంస్కరణలు: పాఠశాల విద్యాశాఖలో ఇంటర్మీడియట్ విలీనంపై వస్తున్న వార్తల నేపథ్యంలో సీఎం గారు స్పష్టత ఇచ్చారు. ఈ విలీన ప్రక్రియపై సమగ్రంగా అధ్యయనం చేసి, అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.నాణ్యమైన విద్యే లక్ష్యం: విద్యా సంస్కరణలు అనేవి విద్యార్థుల చదువును మెరుగుపరచడానికి ఉండాలి తప్ప, వారికి అడ్డంకిగా మారకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అందుకే విద్యార్థుల భవిష్యత్తుకు భంగం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వ భరోసా: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు నాణ్యమైన విద్యా బోధన అందించడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.




సంకల్పం వజ్ర సమానం..
భక్తి అనంతం. ఆ హనుమంతుని కృపతో
మన రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో
విరాజిల్లాలని మనసారా కోరుకుంటూ..
మీకు మీ కుటుంబ సభ్యులకు
హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

మీ
జి.మధుసూదన్ రెడ్డి(+వీ=)
దేవరకద్ర శాసన సభ్యులు

# ఎన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



హనుమాన్ జయంతి సందర్భంగా ఎన్జీఆర్ఐ హబ్సిగూడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకన్న, బజారు పాండు గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు బికుమల్లా అంజయ్య గుప్తా, ఈగ అంజనేయులు, తుమ్మల దేవి రెడ్డి ,బుసం రఘునాథ్ రెడ్డి, వర్కాల మదన్ గౌడ్, కడప నర్సింగ్, కిషన్ నాయక్, సంతోష్ కుమార్, రవి శర్మ, హబ్సీగూడ కాంగ్రెస్ నాయకులు గుండు రాజన్న, మాలు నాయక్, సుమన్ నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.





# మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన బండి సాయి భగీరథను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల చౌరస్తాలో సాయి బొమ్మల దహనం రాస్తారోకో

నేరేడుచర్ల:-మే 12 అన్వేషనేత్రం

నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రం నందు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల చౌరస్తాలో బిఆర్ యస్వి విద్యార్థి విభాగం యువజన విభాగం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి బండి సంజయ్ సాయి భగీరథ చిత్ర పటాలను తాగాలబెట్టడం జరిగింది . ఈ సందర్భంగా బండి సంజయ్‌కు, ఆయన కుమారుడు భగీరథకు వ్యతిరేకంగా నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురిచేసిన ఘటనలో పోక్సో చట్టం కింద కేసు నమోదు కావాల్సి ఉండగా, దానిని హనీ ట్రాప్‌గా మార్చి కేసును నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు రాష్ట్రంలో బీజేపీ–కాంగ్రెస్ ఒక్కటే అని వస్తున్న ఆరోపణలు నిజమవుతున్నాయి. బండి సంజయ్ తన అహంకారాన్ని తగ్గించుకోవాలి. ఈ ఘటనకు బాధ్యత వహించి ఆయన వెంటనే తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి. ప్రభుత్వం స్పందించి బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.బాధిత బాలిక కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంత వరకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బిఆర్ యస్వి రాష్ట్ర నాయకులు షోయబ్ నియోజకవర్గ మాజీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పల్లెపంగ నాగరాజు పెరుమాళ్ళ సతీష్ కుమార్ తకెళ్ళ నాగార్జున షేకే నాగుల్ మీరా మాతంగి సతీష్ కుమార్ పోలే అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








# పేద విద్యార్థుల కోసం ఉచిత ఇంగ్లీష్ మీడియం స్కూల్

## వీవీఎం పాఠశాల బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశంగారు



నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారి మానస పుత్రికగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన "ఉద్దీపన వివిఎం ఇంగ్లీష్ మీడియం (ఖీతీవవ నాఎెష్ట్రశీశీ్ర)" పాఠశాల బ్రోచర్‌ను సోమవారం ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులతో మాట్లాడుతూ "పేద విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను పూర్తిగా ఉచితంగా అందించి వారిని ప్రయోజకుల్ని చేయడమే ఈ పాఠశాల లక్ష్యం. నేటి నుండే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాలి. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించాలి" అని సూచించారు. "ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియం విద్యను పేదింటి బిడ్డలకు అందించాలి. డిజిటల్ తరగతులు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, క్రీడా సౌకర్యాలు అన్నీ వసతులు అందుబాటులో ఉంచుతాం. పేదరికం విద్యకు అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ఈ స్కూల్ నడుపుతున్నాను. పెద్ద ఎత్తున పేద విద్యార్థులు చేరేవిదంగా చూడండి. ఈ పాఠశాల ద్వారా వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాం" అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశంగారు ప్రత్యేక పూజలు

హనుమాన్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం మరియు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గారు ఆలయానికి చేరుకుని స్వామి వారికి అభిషేకం, అర్చనలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా "నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి, సౌభాగ్యం వెల్లివిరియాలి" అని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# చిట్యాల మున్సిపల్ చైర్మన్ గారి నిర్ణయం పట్ల హర్ష వ్యక్తం చేసిన 7వార్డు కౌన్సిలర్ మరియు ఆంజనేయ స్వామి భక్తులు.

ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ నందు 7 వ వార్డు లో పాటి




మీద ఉన్నటువంటి అతి పురాతన శ్రీ భక్తంజనేయ దేవాలయం లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలని శ్రీ వాసు పంతులు గారి చేతుల మీద గా నిర్వహించడం జరిగింది....ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప,మరియు హనుమాన్ భక్తుల సౌకర్యార్థం ఒక హాల్ నిర్మించుటకు చిట్యాల మున్సిపల్ నిధుల నుండి కేటాయించి నిర్మిస్తానని చైర్మన్ పందిరి గీతా రమేష్ గారు హామీ ఇచ్చారు... దీనికి హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఏడవ వార్డు కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్ గారు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ గారు. చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గారు కౌన్సిలర్లు బొబ్బలి సందీప్ రామ్ రెడ్డి గారు.. కుక్కల మోహన్ ఏర్పుల పరమేష్, నాయకులు అవిరండి సుందర్, భక్తులు పాల్గొన్నారు...




ఓం ఆంజనేయాయ విద్మహే వాయుపుత్రాయ ధీమహితన్నో హనుమత్ ప్రచోదయాత్
రాష్ట్ర ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు
మీ
గుడిపాటి లక్ష్మీ నర్సింహ్మా
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల





రాష్ట్ర ప్రజలకు శ్రేయోభిలాషులకు,బంధుమిత్రులకు ,పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు
మీ
చామాల కిరణ్ కుమార్ రెడ్డీ
భువనగిరి పార్లమెంట్ సభ్యులు





రాష్ట్ర ప్రజలకు శ్రేయోభిలాషులకు,బంధుమిత్రులకు ,పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు
మీ
గుత్తా అమిత్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.

# గ్రామ ప్రజలందరి కి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గ్రామంలో నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలకు 15,000 వేల రూపాయల చందా ప్రకటించి తన భక్తి భావాన్ని చాటుకోని ,ఆ భగవంతుని యొక్క అనుగ్రహం గ్రామ ప్రజలందరి పై వుండాలని కోరుకున్న గౌరవ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి తనయుడు గౌరవ తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్
శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు
ఈ సందర్భంగా హనుమాన్ జయంతి నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అడగగానే ఆర్థికం గా సహకరిస్తున్నా గౌరవ అమిత్ సార్ గారి కి ఆ భగవంతుని యొక్క అనుగ్రహం,ఆశీస్సులు,దీవెనలు ఉండాలని మనస్పూర్తి గా కోరుకుంటూ ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.



RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం


ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిందించడం సరికాదు

## వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్




ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఆడిన ఎనిమిది మ్యాచుల్లో ఆరు ఓటములతో ప్లేఆఫ్ ఆశలు గల్లంతయ్యే స్థితిలో ఉన్న ఈ టీమ్ ప్రదర్శనపై ఇప్పుడు తీవ్రంగా చర్చ కొనసాగుతోంది. అయితే జట్టు వైఫల్యానికి కేవలం కెప్టెన్ హార్దిక్ పాండ్యాని మాత్రమే బాధ్యుడిని చేయడం సరికాదని వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్ అభిప్రాయపడ్డారు. సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి స్టార్ ప్లేయర్లు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటున్న వరుస ఓటములపై హార్దిక్ పాండ్యా స్పందిస్తూ.. తన వ్యక్తిగత ఫామ్ మెరుగుపడాల్సిన అవసరం ఉందని నిజాయితీగా అంగీకరించాడు. అయితే ఇయాన్ బిషప్ మాట్లాడుతూ.. "జట్టు ఫెయిల్యూర్ లో ఒక్క వ్యక్తిని బాధ్యుడిని చేయడం తప్పు. కెప్టెన్ దగ్గర ఎన్ని ప్లాన్స్ ఉన్నా, ప్లేయర్లు మైదానంలో రాణించకపోతే ఫలితం ఉండదు. హార్దిక్ వ్యూహాలు మార్చుకోవచ్చు, కానీ అతనికి స్టార్ ప్లేయర్ల సపోర్ట్ చాలా అవసరం" అని అన్నారు. సన్ రైజర్స్ తో జరిగిన గత మ్యాచ్ లో 243 పరుగులు చేసి కూడా కాపాడుకోలేకపోవడం ముంబై బౌలింగ్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ముంబై టీమ్ లో ప్రధాన బలమైన సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ఈ సీజన్ లో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. సూర్యకుమార్ 8 మ్యాచుల్లో కేవలం 162 పరుగులు మాత్రమే చేశాడు, అతని సగటు 20కి పడిపోయింది. ఇక బుమ్రా పరిస్థితి మరీ ఘోరం. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అతనికి అత్యంత కష్టతరమైన సీజన్ అని చెప్పొచ్చు. ఆడిన 8 మ్యాచుల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ప్రపంచ స్థాయి బౌలర్ ఇలాంటి ప్రదర్శన ఇస్తాడని ఎవరూ ఊహించలేదు. టీ20 ప్రపంచకప్ 2026 గెలిచిన తర్వాత బుమ్రా, సూర్య వంటి కీలక ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి దొరకలేదని బిషప్ విశ్లేషించారు. "వరల్డ్ కప్ గెలవడానికి వారు ఎంతో శ్రమించి ఉంటారు. మానసికంగా, శారీరకంగా వారు అలసిపోయి ఉండొచ్చు. నిజానికి బుమ్రా వంటి బౌలర్ కు ఐపీఎల్ కు ముందు తగినంత బ్రేక్ ఇచ్చి ఉంటే బాగుండేది. అప్పుడు అతను కొత్త ఉత్సాహంతో, తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని బరిలోకి దిగేవాడు" అని బిషప్ అభిప్రాయపడ్డారు. ముంబై ఇండియన్స్ ఇప్పుడు అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉంది.




# ముంబై ఇండియన్స్ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ స్టార్ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత ఆయన ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. తాను సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నందుకు తన సహచర ఆటగాడు, దక్షిణాఫ్రికా దిగ్గజం క్వింటన్ డికాక్ తనను డ్రెస్సింగ్ రూమ్‌లో తిట్టాడని సరదాగా చెప్పుకొచ్చాడు. అయితే ఇది కోపంతో అన్న మాటలు కాదని.. తమ మధ్య ఉన్న గాఢమైన స్నేహానికి గుర్తు అని ఆయన స్పష్టం చేశారు. ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు విదేశీ ఆటగాళ్ల ఎంపిక విషయంలో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ర్యాన్ రికెల్టన్, క్వింటన్ డికాక్ ఇద్దరూ ఒకే ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పడుతున్నారు. సీజన్ ఆరంభంలో డికాక్ లాంటి మేటి ఆటగాడు బెంచ్‌పై ఉండటం వల్ల తాను మానసిక ఒత్తిడికి గురయ్యానని ర్యాన్ రికెల్టన్ అంగీకరించారు. ప్రపంచమంతా క్వింటన్ డికాక్ ను ఆడించాలని కోరుతున్నప్పుడు ఆ ఒత్తిడి తట్టుకుని రాణించడం సవాలుతో కూడుకున్న పని అని ఆయన పేర్కొన్నారు. అయితే క్వింటన్ డికాక్ చేతికి గాయం కావడంతో ర్యాన్ రికెల్టన్ కు తిరిగి తుది జట్టులోకి వచ్చే అవకాశం దక్కింది. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై విజయం తర్వాత ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ.. "నేను ఈరోజు సెంచరీ చేసే ఛాన్స్‌ను చేజేతులా వదిలేశానని నన్ను తిట్టిన మొదటి వ్యక్తి డికాక్. అతను అన్న మాటతో నేను కూడా ఏకీభవిస్తాను. మా మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంది. మేమిద్దరం ఒకరికొకరు ఎంతో మద్దతుగా ఉంటాం" అని వెల్లడించారు. మైదానంలో పోటీ ఉన్నప్పటికీ.. బయట మాత్రం తామిద్దరం మంచి స్నేహితులమని, డి కాక్ తన ఎదుగుదలకు ఎంతో సహాయం చేస్తున్నాడని రికెల్టన్ ప్రశంసించాడు తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత ర్యాన్ రికెల్టన్ ఆడిన చివరి మూడు ఇన్నింగ్స్‌ల్లో 121.5 సగటుతో 243 పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 8 మ్యాచ్‌ల్లో 380 పరుగులతో ముంబై ఇండియన్స్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ర్యాన్ రికెల్టన్ స్ట్రైక్ రేట్ 190కి పైగా ఉండటం విశేషం. తన బ్యాటింగ్ శైలిని మెరుగుపరచుకోవడంలో డికాక్ ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తున్నాడని.. నెట్స్‌లో తన బ్యాటింగ్‌ను గమనిస్తూ చిన్న చిన్న మార్పులు సూచిస్తున్నాడని ర్యాన్ రికెల్టన్ కృతజ్ఞతలు తెలిపాడు. వ్యక్తిగతంగా ర్యాన్ రికెల్టన్ రాణిస్తున్నప్పటికీ.. ముంబై ఇండియన్స్ జట్టుకు ఈ సీజన్ ఏమాత్రం కలిసిరావడం లేదు. 10 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం 6 పాయింట్లతో పట్టికలో 9వ స్థానంలో ఉంది. సమీకరణాలు చూస్తే ముంబై ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించినట్లే.

RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా CINEMA



# ఓటిటిలోకి వచ్చేస్తోన్న దురంధర్-2

## బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ 2

ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న ఈ సినిమా డిజిటల్ విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తాజాగా ఓటీటీ విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడు మే 15 నుంచి ఈ సినిమా ఓటీటీలో ప్రసారం కానుందని సినీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. 'ధురంధర్ 2' ఒకేసారి రెండు ప్రముఖ ఓటీటీ వేదికల్లో విడుదల కానుంది. భారతదేశంలో ఈ చిత్రం జియో హాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుండగా, విదేశీ ప్రేక్షకుల కోసం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. అంతేకాకుండా ఈ సినిమాను కేవలం హిందీలోనే కాకుండా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా విడుదల చేయనున్నారు. దీంతో దక్షిణాది ప్రేక్షకులు కూడా తమ భాషలో ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. మరో ప్రత్యేకత ఏమిటంటే.. థియేటర్లలో ప్రదర్శించిన సాధారణ వెర్షన్‌కు భిన్నంగా, ఓటీటీలో 'రా అండ్ అన్‌కట్' వెర్షన్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. అంటే థియేటర్లలో చూపించని కొన్ని ప్రత్యేక సన్నివేశాలు కూడా ఓటీటీ వెర్షన్‌లో ఉండనున్నాయి. దీంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. 2025 చివర్లో విడుదలైన 'ధురంధర్' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ సీక్వెల్ మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచే అద్భుత స్పందన అందుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారతీయ సినీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో రెండో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో మొదటి స్థానంలో 'దంగల్' కొనసాగుతుండగా, 'బాహుబలి 2'ను వెనక్కి నెట్టి 'ధురంధర్ 2' రెండో స్థానాన్ని దక్కించుకోవడం విశేషంగా మారింది. ఈ చిత్రాన్ని దర్శకుడు ఆదిత్య ధర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. సినిమాలో సారా అర్జున్, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. భారీ యాక్షన్ సన్నివేశాలు, స్పై నేపథ్యం, ఉత్కంఠభరిత కథనం, అద్భుత విజువల్స్‌తో తెరకెక్కిన 'ధురంధర్ 2' ఓటీటీలో కూడా అదే స్థాయి స్పందన అందుకుంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వారణాసికి బయలుదేరుదాం

## హీరోయిన్ ప్రియాంక ఆసక్తిక పోస్ట్

ఎస్ఎస్ రాజమౌళి –మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.





# ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైనదే

## నటి త్రిష ఆసక్తికర పోస్ట్

ఫిల్మ్ స్టార్ త్రిష తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష సోమవారం తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాషన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434